PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 120 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- సోమవారం 28 ఏప్రిల్ 2025


కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి




పహల్గామ్ ఉగ్రదాడి కేసులో కీలక మలుపు..






# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

- ఆపరేషన్ కగార్‌ను ఆపండి - కేంద్రానికి కేసీఆర్
- వచ్చేది బీఆర్ఎస్సే - వేధిస్తున్న ప్రతి పోలీస్ లెక్క తెలుస్తాం: కెసిఆర్
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన ప్రభంజనం
- నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ : కెసిఆర్
- ఏడాది దాటినా ఏం చేస్తున్నారు.. సర్కారుపై కేసీఆర్ ఫైర్
- రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా కేసీఆర్ ప్రసంగం


**ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే..మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం బయల్దేరిన సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. "1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం"" సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశ మిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం. వివరాలు 2లో



## ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** పహల్గామ్ ఉగ్రదాడిపై మరోసారి ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. దేశాన్ని, ప్రపంచాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక.. దాన్ని నాశనం చేయడానికి శత్రువులు ప్రయత్నించారని చెప్పారు. ఉగ్రదాడిపై అంతా అగ్రహంతో రగిలిపోతున్నారని అన్నారు. ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందని.. ఉగ్రవాదులకు ధీటైన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో అన్ని పౌరుల ఐక్యత అత్యంత ముఖ్యమైందని.. కష్టకాలంలో దేశం మొత్తం ఏకతాటిపై నిలిచిందన్నారు. ఈ పోరాటంలో భారత లోని 1.4 బిలియన్ల ప్రజలకు ప్రపంచం అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో శాంతి తిరిగి వస్తోందని, పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని, అభివృద్ధి పనుల్లో పురోగతి ఉందని మోడీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.

## స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఎస్‌ఐలకు స్థానచలనం




## కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

### - రేవంత్‌ను కోరిన శాంతి చర్చల కమిటీ



**హైదరాబాద్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్ర అందజేశారుదీనిపై స్పందించిన సీఎంరేవంత్‌రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు.గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచన లు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారుసిఎం ను కలిసిన శాంతి చర్చల కమిటీ లో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు ముఖ్యమంత్రి ని కోరారు శాంతి చర్చల కమిటీ నేతలు. ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు .

## రాష్ట్ర నూతన సీఎస్‌గా రామకృష్ణారావు



**హైదరాబాద్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణా రావు నియమితుల య్యారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా, 1989 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతికుమారి 2021 జనవరి నుంచి సీఎస్‌గా వివరాలు 2లో

## తెలంగాణకు వర్ష సూచన..

### - 22 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..!



**హైదరాబాద్,27 (పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణలో ఆదివారం తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు 22 జిల్లాలకు ఆరెంజ్, ఏడు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం వివరాలు 2లో

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం



**ములుగు,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్రమంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచారం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు.మావోయిస్టులు వివరాలు 2లో

## రాష్ట్ర నూతన సీఎస్‌గా రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారు. అయితే ఆమె పదవీ కాలం ఈ నెల 30న ముగియనుంది. తదుపరి సీఎస్‌గా రామకృష్ణారావు నియమితులయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణ రావు ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ గా ఉన్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనుంది.

## తెలంగాణకు వర్ష సూచన..

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అలాగే, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రంలో రెండురోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడుతుందని.. బుధవారం నుంచి రెండురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలు కొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగు తోంది. రుద్రారం పొడవునా ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా విస్తృత ప్రచారం సాగినప్పటికీ అధికారులు నిర్ధారించలేదు.

## కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి




**కొడంగల్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు కార్లు ఢీకొన్న ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటకలోని గనుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో వెళ్లి తిరిగి వస్తుండగా.. చిట్టపల్లి-యాలమద్ది గ్రామాల మధ్య రహదారిపై బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మృతదేహాలను కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యుత్సాహం.. బీఆర్ఎస్ సభకు వస్తున్న జనాలను అడ్డుకుంటున్న పోలీసులు

**ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):**ఓరుగల్లు గడ్డ మీద ఎల్కతుర్తి వేదికగా కొనసాగుతున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పోలీసులు ఆటంకాలు సృష్టిస్తున్నారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. గులాబీ పండుగకు తరలివస్తున్న జనాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎల్కతుర్తికి వచ్చే నలు వైపులా దారులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎల్కతుర్తికి చేరుకునే మార్గాల్లో లారీలను అడ్డం పెట్టి.. బీఆర్ఎస్ సభకు తరలివస్తున్న ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నారు. పోలీసుల వైఖరితో ఎటు చూసినా దాదాపు 12 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో పోలీసుల తీరుపై తెలంగాణ ప్రజలు మండిపోతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోలేకపోతుందని ప్రజలు మండిపడుతున్నారు.

# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు""రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం"

### తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?

"ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు""ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఏఎస్‌లకు స్థానచలనం




**హైదరాబాద్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించింది.గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కు మార్‌కు బాధ్యతలు అప్పగించింది.ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఎండీఏ వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ-సీఈవోగా నిఖిల, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పీ కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ-ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది.జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రారెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్ఎండీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..హెచ్చరిన పాకిస్థాన్

**పాకిస్థాన్,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశంపై అణు బాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లుతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయుధాలకు తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది. తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి.ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికీ వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి



ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణి నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ రెండు రోజుల్లోనే భారతీయ వైమానిక రంగం కుదేలు అయింది. మరో పదిరోజులు పోతే పూర్తిగా దివాళాకు వెళ్లుతుందని హెచ్చరించారు పలు ప్రతీకార చర్యలతో భారత్ తనకు తాను శిక్ష విధించుకొంటోంది. ఇది ఓ విధంగా భారత్ స్వీయ లిఖిత మరణశాసనం కానుందని ఘాటుగా స్పందించారు.**పదే పదే ఉగ్ర దాడుల పసలేని వాదన...**ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉగ్రదాడులు జరిగినా వాటికి పాకిస్థాన్‌పై నిందలకు దిగడం భారత్‌కు అలవాటు అయింది. అసలు ఎందుకు దాడులు జరిగాయి? ఆ దేశ ఇంటలిజెన్స్ వర్గాల వైఫల్యం గురించి , డీలా పడ్డ భద్రతా బలగాల శక్తియుక్తుల గురించి విశ్లేషించుకోవడం లేదని మంత్రి మండిపడ్డారు. వాణిజ్యపరమైన ఆంక్షలకు దిగడం కేవలం భారత్‌కు తెలుసునా? ఇప్పటికే తమ దేశం పలు ప్రతిచర్యలకు దిగిందని గుర్తు చేశారు. ఇటీవలే పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ ఓ ప్రకటన చేశారు. ఇందులో ఆయన తమ దేశం పలు కారణాలతో ఉగ్రవాద సంస్థలకు నిధులు అందించడం ,మద్దతు నివ్వడం జరిగిందని , శిక్షణ కూడా సాగుతోందని అంగీకరించారు. గత మూడు దశాబ్దాలుగా ఇదే తంతు సాగుతోందని తెలిపి ఇందుకు ప్రధాన కారణం, తెరవెనుక సూత్రధారులు అమెరికా, యూరప్ దేశాలు, బ్రిటన్ అని విమర్శించారు.ఈ చెత్త పనిని తాము ఇతర దేశాలతో కలిసి సాగిస్తున్నామని , అయితే ఈ తప్పిదంతో తమ దేశం పూర్తిగా కోలుకోలేని రీతిలో దిగజారిందని గుర్తించి చింతిస్తున్నామని కూడా ఓ ఇంటర్వ్యూలో ఈ మంత్రి తెలిపారు. తమ దేశం సోవియట్ యూనియన్ వ్యతిరేక యుద్ధంలో చేరకపోయి ఉంటే, తరువాత 9/11 దాడుల అనంతరం అమెరికాకు అనుకూల ధోరణి అవలంభించకుండా , స్వతంత్రంగా ఉండి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి రాకపోయేదని, తిరుగులేని విజయపథంలో సాగేవారిమని చెప్పారు. అసలు పాకిస్థాన్‌లో ఇప్పుడు లష్కరే తోయిబా ఆనవాళ్లే లేవు. దాడులకు ఇక్కడి నుంచి వ్యూహ రచన సాగిందని, ఉగ్రవాదులు సరిహద్దులుదాటి వెళ్లి దాడులకు దిగుతున్నారని చెప్పడం కేవలం భారతదేశ వైఫల్యం తప్పితే మరోటి కాదని పాకిస్థాన్ మంత్రులు ఇప్పుడు ఎదురుదాడులకు దిగుతున్నారు.

# పహల్‌గామ్ ఉగ్రదాడి కేసులో కీలక మలుపు..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రకృతి అందాల నడుమ అత్యంత సౌందర్యంగా ఉండే పహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. పర్యాటకులపై విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీశారు. ఈ ఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసింది. ఉగ్రవాదలకు వ్యతిరేకంగా అందరిని ఒక తాటిపైకి తెచ్చింది. ఉగ్రవాదులను, వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసును భారత భద్రత బలగాలు, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. అయితే ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ)కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అప్పగించింది. ఘటన జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యటకులను పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీస్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు.పహల్‌గామ్‌లోకి ప్రవేశించే, బయటకు వెళ్లే మార్గాలను ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలు చేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు. ఘటనస్థలంలో తీసుకున్న ఫోటోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని.. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# ఖానాపూర్ మండలంలో బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు

- గులాబీ జెండాలతో ముస్తాబైన ఖానాపురం మండల కేంద్రం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలతో కదిలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు





**ఖానాపూర్, ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని 21 గ్రామపంచాయతీలలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేసి బిఆర్ఎస్ రజతోత్సవ సమరశంకానికి కదిలిన గులాబీ దండు.మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మన ఇంటి పార్టీ టీఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబరాలతో ఖానాపురం మండలం అంతా గులాబీమయం అయింది. బండెనుక బండి కట్టినట్టు ఖానాపురం మండల వ్యాప్తంగా సుమారు 3000 మంది కుటుంబ సభ్యుల మధ్య తమ గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి రజతోత్సవ సమర శంఖానికి బయలుదేరారు.ఈలలు, కేరింతలు, డీజే పాటలతో పార్టీ రజతోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలా సాగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతతో ప్రజలు పార్టీ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వస్తున్నారని అన్నారు. ఖానాపురం మండలం నుండి స్వచ్ఛందంగా ఒక్క కేసీఆర్, పెద్ది.. పిలుపుతో వేలాదిగా తరలివస్తున్న కార్యకర్తలకు అభివాదాలు తెలియజేశారు.పార్టీ నిర్వహించే రజతోత్సవ సభతో కెసిఆర్ స్థానం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రపంచమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ మాట్లాడబోయే మాటలు కోసం ఎదురు చూస్తుందని అన్నారు. కెసిఆర్ నిర్వహించే రజతోత్సవ సభతో సోషల్ మీడియా షేక్ అవుతుందని అన్నారు. ఔర్ ఏక్ దక్కా కెసిఆర్ పక్కా అనే నినాదమే తెలంగాణ వ్యాప్తంగా వినిపిస్తుందని అన్నారు.తెలంగాణ ప్రజల గుండెచప్పుడు బిఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతో సభకు వేలాదిగా పాదయాత్రగా వస్తున్నా.. లక్షలాదిగా మోటార్ సైకిల్ ర్యాలీగా వస్తున్నా. మూగ జీవాలు సైతం కేసీఆర్ నిర్వహించే రజతోత్సవ సభకు విచ్చేస్తుంటే అధికార పార్టీ గుండెల్లో గుబులు పుట్టుకుందని ఎద్దేవా చేశారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రెండో అతిపెద్ద మహాసభగా చరిత్రలో నిలిచిపోతుందని దానికి మన ప్రాంత బిడ్డ పెద్ది నాయకత్వం వహించడం మన ప్రాంతానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు, పెద్ద ఎత్తున గులాబీ అభిమానులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలి వెళ్తున్న కార్యకర్తలకు, నాయకులకు చల్లటి నీళ్లు పంపిణి





**హనుమకొండ, ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 47వ డివిజన్ లోని సిద్దు టెంట్ హౌస్ దగ్గర బిఆర్ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో 25వ రజతోత్సవ సభకు తరలి వెళుతున్న బిఆర్ఎస్ నాయకులకు బాటసారులకు చల్లటి నీళ్లను అందజేసి వారి దప్పిగా తీర్చారు. ఈ కార్యక్రమన్ని ప్రారంభించడానికి విచ్చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. బి ఆర్ యస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభకు తరలివెల్లే నాయకులకు, కార్యకర్తలకు, బాటసారులకు చల్లటి నీరు అందిస్తున్న సిద్దు టెంట్ హౌస్ గబ్బేట శ్రీనివాస్ కి ధన్యవాదములు తెలియజేశారు. అలాగే ఈ సభ ను చూసి కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలని ఇచ్చిన 6 గ్యారంటీలను అమలుచేయాలని లేకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఊరుకునే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజు, శిరుమల్ల దశరథం, ఎండి అఫ్జల్, ఇమ్మడి రవి, కోండ్ర శంకర్, గబ్బేట కరుణ్, గాజుల విజయ్, రామగిరి రాంచందర్, సిరిపాక కుమార్, ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## శ్వేతార్కఆలయాన్ని సందర్శించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి



**హనుమకొండ, ఏప్రిల్ 27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈనెల 30వ తేదీ నుండి మే 4వ తేదీ వరకు పంచాంగదీక్షతో జరుపబడేటువంటి శ్వేతార్క గణపతి స్వామి వారి 27వ వసంతోత్సవ కార్యక్రమాల సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరమహంస పరివ్రాజకాచార్యులు మదనానంద సరస్వతి పీఠాధిశ్వరులు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారు పరిశీలించారు. అందరం అయినవోలు రాధాకృష్ణ శర్మ సాయి కృష్ణ శర్మలతో ఉత్సవాలలో జరుపబడుతున్న పూజా కార్యక్రమాల గురించి, చేస్తున్నటువంటి ఏర్పాట్ల గురించి ఊరేగింపు కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాల్లో జరుపబడే హోమ కార్యక్రమాన్ని అభిషేక కార్యక్రమాలు గాని ఈ విధంగా నిర్వహిస్తే చక్కటి ఫలితాలు వస్తాయో వాటికి సంబంధించిన విధానాల గురించి కొన్ని సూచనలు చేసినట్లుగా అయినవోలు రాధాకృష్ణ శర్మ తెలిపారు. ఒకటో తారీకు ఉదయం స్వామి వారు దేవాలయాన్ని తిరిగి సందర్శిస్తారని ఆరోజు స్వామి వారికి పాద పూజా కార్యక్రమం ఉంటుందని భక్తులు స్వామివారి శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని మరి ఉత్సవాలను జయప్రదం చేయడమే కాకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా మరి పూజ కైంకర్యాల్లో పాల్గొనవలసిందిగా వారు తెలియజేశారు. దేవాలయ చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ దేవాలయ మేనేజర్ రవి అసిస్టెంట్ మేనేజర్ దుర్గం సుదీర్ ప్ఆర్వో మని గంటా శ్రీనివాసరావు పాక పవన్ కుమార్ సాయికుమార్ సాయిరాం వీరేందర్ తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్పందన జానపద కళామండలి వారి ఆధ్వర్యంలో కళా ప్రదర్శన



**హనుమకొండ, ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా, ఖిలా వరంగల్ మండలం శంభునిపేట ప్రాంతంలో స్పందన జానపద కళామండలి వారి ఆధ్వర్యంలో జానపద కళాకారులను వారి ప్రతిభను బయటకి తీయడానికి ఏర్పాట్లు చేసినా కళావేదికలో చిందు యక్ష జ్ఞాన కళాకారులు, డప్పు కళాకారులు వారి విన్యాసాలను కళారూపాలను ప్రదర్శించడానికి ఏర్పాటు చేసుకున్న వేదిక లో.... వరంగల్ నగరపాలక సంస్థ 17వ డివిజన్ బోల్లికుంట గ్రామ డప్పు కళాకారుల విన్యాసాలను చూసి వారికి బోల్లి కుంట వాస్తవ్యుడు.. అభినవ అంబేద్కర్ బిరుదాంకితుడు "సమాజ సేవా రత్న" అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ' దళిత రత్న""పసునూరి మనోహర్ డప్పు కళాకారులకు డప్పు లు బహుకరిస్తూ శాలువాతో సత్కరించినారు. సత్కారం పొందిన వారు వరంగల్ నగరపాలక సంస్థ 17వ డివిజన్ చెందిన బొల్లి కుంట గ్రామ వాస్తవ్యులు పసునూరి ఎల్లయ్య, పసునూరి కుమారస్వామి (అలియాస్ బొక్కల కుమారస్వామి..) పసునూరి ప్రభాకర్ ఏసు పసునూరి బాబు. ( పుచ్చ బాబు), పసునూరి నవీన్ రత్నం ,గజవెల్లి ధనుంజయ, సిహెచ్ చింటూ, శ్రీను తదితరులకు శాలువాలతో సత్కరించడం జరిగింది. అనంతరం చిందుకళాకారులను కూడా శాలువాలతో సత్కరించినారు.

## విద్యార్థులకు మానసిక స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ

- మేమున్నాం ఇకపై మానసిక సమస్యలతో బాధపడవల్సిన అవసరం లేదు
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, సి.ఉమాగౌరి






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 26, (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే పరీక్షల ఫలితాలనేపథ్యంలో విద్యార్థుల మానసిక స్థితిగతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుం టున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి శనివారం ప్రకటనలో తెలిపారు. గత అనుభవాల ప్రకారం పరీక్షల ఫలితాల సమ యంలో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటు న్నారని అన్నారు. దురదృష్టవశాత్తు, కొన్ని సందర్భాలలో తీవ్ర ఆందోళన ఆత్మహత్య ప్రయత్నాలకు దారితీసిన ఉదంతాలు కూడా చూశామన్నారు. ఇలాంటి బాధాకర ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు, బాధ్యతతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఉమా గౌరీ స్పష్టం చేశారు. ఈ దిశగా భారత ప్రభుత్వం తోపాటు తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ప్రారంభించిన టెలి మానస్ సేవను డాక్టర్ ఉమా గౌరి వివరించారు. ఇది 24 గంటలు అందుబాటులో ఉండే ఉచిత టెలి-మానసిక ఆరోగ్య సహాయ సేవ. పరీక్షల ఫలితాల ఒత్తిడికి లోనయ్యే విద్యార్థులు, వారి తల్లిదం డ్రులతో పాటు మానసిక ఒత్తిడితో బాధ పడుతున్న ప్రతి ఒక్కరికి ఇది మద్దతుగా నిలుస్తుందన్నారు. టెలి మానస్ ను సంప్రదిం చినప్పుడు వారి భాషలోనే ముచ్చటించ బడుతుం దన్నారు. ఆపై శిక్షణ పొందిన మానసిక స్థితిగతులపై నిపుణులతో వారిని కనెక్ట్ చేస్తారన్నారు. వీరిలో మానసిక వైద్యులు, క్లినికల్ సైకాలజిస్టులు, మానసిక సామాజిక కార్యకర్తలు, నర్సులు ఉంటారని తెలిపారు. వారు సమస్యను వినడమే కాదు, అవసరమైన మార్గదర్శకతను, మద్దతును కూడా అందిస్తారని అన్నారు. టెలి మానస్ కేవలం హెల్ప్ లైన్ మాత్రమే కాదు. ఇది ఒక స్నేహపూర్వక మద్దతు ఇచ్చే వ్యవస్థ అని తెలిపారు. అవసరమైన సందర్భాలలో మరింత ప్రత్యేక మానసిక ఆరోగ్య సంబంధిత సదుపాయాలకు కూడా సూచిస్తారని అన్నారు. ఫలితాలపై ఆధారపడకుండా విద్యార్థులు ఎదుర్కొనే ప్రతీ సవాల్లో మేము వారికి పక్కన ఉన్నామనే భరోసా కల్పిస్తామని అన్నారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ.. స్మితా సబర్వాల్‌కు కీలక బాధ్యతలు



**హనుమకొండ, ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లో అధికారులు భారీగా బదిలీ ఐఏఎస్ అయ్యారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఫైనాన్స్ కమిషన్ సెక్రటరీగా స్మితా సబర్వాల్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్గా శశాంక్ గోయెల్, జీహెచ్ఎంసీ కమిషనర్గా ఆర్వీ కర్ణన్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్. వెంకటాద్రి, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిషోర్, ఫ్యూచర్ సిటీ కమిషనర్ శశాంక, జెన్కో సీఎండీగా హరీష్, హెల్త్ డైరెక్టర్గా సంగీత సత్యనారాయణ, పరిశ్రమలు, పెట్టుబడుల సీఈవోగా జయేశ్ రంజన్, హెచ్ఎండీఏ సెక్రటరీగా ఇలంబర్తిలను నియమించారు..

## ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన గ్రామ నాయకులు





**మరిపెడ ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామం నుంచి ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన గుండెపూడి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ సభ విజయవంతం చేయడమే మా లక్ష్యం అంటూ పయనం ఒక్క గుండెపుడి గ్రామంలోనే కాదు పల్లె పల్లెనా గులాబీ జెండాలను ఎగురవేయడంతో గుబాళించిన గులాబీ జెండాలు. ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వైపు పయనమై బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు. గ్రామాల్లో అంతటా ఇంటి పండుగలా సంబరాలు. కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల నుంచి కదులుతున్న గులాబీ దళాలు 25వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం. వచ్చేసారి అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతూ ముందుకు వెళ్తున్న కేసీఆర్ వెంట అడుగులు వేయడానికి ఒక సైనికులలా సిద్ధమవుతున్న గులాబీ దళం శ్రేణులు జై తెలంగాణ అంటూ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు

## ఉర్దూ ఘర్ షాది ఖానా మండల నూతన కమిటీ

**మహబూబాబాద్ ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివారం కేసముద్రం మండల ముస్లిం సోదరులు అందరు కలిసి ఉర్దూ ఘర్ మరియు మండల షాది ఖాన కమిటీని స్థానిక స్కూల్ ఉప్పరపల్లి రోడ్ నందు సమావేశమై మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా మహమ్మద్ రజాక్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎస్కే అమీర్ (విలేజ్), షేక్ జలాల్ శరీఫ్, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జలీల్ (అమీనపురం),సయ్యద్ నాగుల్ మీరా(పెనుగొండ),ఆటో జానీ (అర్పణపల్లి),ఎండి అమీర్(ఉప్పారపల్లి),ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ రఫీ (మాజీ ఉప సర్పంచ్),ఎండి మెయిన్ (అమీనపురం).సహాయ కార్యదర్శులుగా ఎండి బాషా (కల్వల),ఎండీ షాజహాన్ (కోరుకొండపల్లి),చాంద్ పాషా (అర్పణపల్లి),ఎండీ నురోద్దీన్,కోశాధికారి గా ఎండి తాజుద్దీన్...కార్యవర్గ సభ్యులుగా...ఎండి నజీర్,ఎండి జకీర్,షేక్ నజీర్ (ఎక్స్ కో ఆప్షన్),ఎండి యాకూబ్ డిష్,ఎండి రఫీ,మొహమ్మద్ షబ్బీర్ (బ్యాటరీ),సయ్యద్ నాగుల్ మీరా, షేక్ సలీం,మొహమ్మద్ అంకుష్ (రంగాపురం),మొహమ్మద్ బాషా,డాక్టర్ తాజుద్దీన్,ఎండి అంకుష్(ఉప్పరపల్లి).ఈ ఎన్నిక కేసముద్రం మండల గౌరవ సలహాదారులు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.గౌరవ సలహాదారులు ఎండి ఆయుబ్ ఖాన్, షేక్ రషీద్, షేక్ అమీర్, షేక్ మహబూబ్, షేక్ హాశం,ఎండి షబ్బీర్, ఎండి రఫీ ఖాన్, ఎండి నవాజ్, ఎండి నయీమ్, షేక్ ముజ్జు వీరి సమక్షంలో ఎన్నిక జరిగింది.



## ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డికి గ్రామ పంచాయతీ వర్కర్స్ సన్మానం



**కురవి, ఏప్రిల్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్ సీనియర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు కురవి మండల కేంద్రంలో సింగ్ రమేష్ దడగల నరసయ్య ఇరుగు సుగుణల ఆధ్వర్యంలో కురవి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ( ఏ ఐ టి యు సి అనుబంధం) ఘనంగా సన్మానించారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ప్రభుత్వ విప్పు రామచంద్రనాయక్ గారి సహకారంతో వారికి అన్ని విధాల ప్రభుత్వపరంగా సహాయం అందేటట్టు చూస్తానని అన్నారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, తురక రమేష్ లు పాల్గొన్నారు.

## గాంధిరోడ్డు వీక్లీ మార్కెట్‌లో బిఆర్ఎస్ పార్టి గద్దె నిర్మించి పార్టి జెండా ఆవిష్కరణ..





**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు నగరంలోని 45వ డివిజన్ గాంధిరోడ్డు, వీక్లీ మార్కెట్ లో రజోత్సవ బహిరంగ సభకు బయలుదేరుతు బిఆర్ఎస్ పార్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ జెండా ఆవిష్కరణ చేసి, మొదటిసారిగా జెండా ఆవిష్కరణ చేసిన సందర్భంగా ఆనందం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టి గద్దెను నిర్మించి పార్టి జెండాను ఎగురవేసిన బిఆర్ఎస్ పార్టీ లీడర్, మాజీ కార్పొరేటర్ బోయిన్‌పల్లి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టి నాయకులు మొహమ్మద్ షబ్బీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రమట్టి తరలించే లారీల డ్రైవర్లకు కౌన్సెలింగ్...!

- కురవి ఎఎస్సై వెంకన్న





**కురవి, ఏప్రిల్ 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్ర మట్టి రవాణా చేస్తున్న లారీలపై పట్టాలు లేకుండా రవాణా చేస్తుండటంతో లారీ వెనుక నుండి వచ్చే ప్రయాణీకులకు కండ్లలో మట్టి పడి ప్రమాదాలు జరుగుతున్నాయని.లారీ డ్రైవర్ లపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎర్ర మట్టి తరలించే లారీలపై పట్టాలు లేకుండా నడపకూడదని కురవి ఎఎస్సై వెంకన్న కురవి జాతీయ రహదారిపై లారీ డ్రైవర్ లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.. దాంతో తమ తప్పు తెలుసుకున్న లారీ డ్రైవర్ లు వెంటనే ఎర్రమట్టి తరలించే లారీలపై పట్టాలు కప్పి ముందుకు కదిలారు. దాంతో కురవి ఎఎస్సై వెంకన్న ను పలువురు ప్రయాణికులు అభినందించారు.

### కబ్జా గురైన స్మశాన వాటిక రోడ్డు పునర్దనించకపోతే

# ఆమరణ నిరాహార దీక్ష...

- సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్



**జమ్మికుంట,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం స్మశాన వాటిక దారి 9 ఫీట్ల రోడ్డు విషయమై ఈనెల 22వ తేదీన జమ్మికుంట పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త సిలివేరు శ్రీకాంత్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో పాటు జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు లను మర్యాదపూర్వకంగా కలిసి స్మశాన వాటిక రోడ్డు కబ్జా విషయమై గతంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు కబ్జా గురైన భూమిలో బోర్డును పాతడం జరిగింది ఇట్టి బోర్డును కబ్జాదారుడు తొలగించి అక్రమంగా కాంపౌండ్ వాళ్ళు నిర్మాణం చేపట్టాడు ఇట్టి విషయంపై సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తో పాటు జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు లను కబ్జా గురైన స్థలానికి తీసుకువచ్చి విచారణ చేపట్టడం జరిగింది జమ్మికుంట తహసిల్దార్ గట్ల రమేష్ బాబు కబ్జాకు గురైన రోడ్డును నక్ష తెప్పించి స్మశాన వాటికకు పాత రోడ్డును ఎలాగైతే ఉందో రోడ్డును పునర్దరించే విధంగా చర్యలు తీసుకుంటానని చెప్పినప్పటికీ కూడా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు ఇట్టి విషయంపై సామాజిక కార్యకర్త సిల్వర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇట్టి రోడ్డుకు సంబంధించిన సర్వే నంబర్స్ 793/A/2,793/B కొందరు రాజకీయ నాయకుల అండదండలు కబ్జాదారుడికి ఉండడంతో ఇట్టి స్మశాన వాటిక రోడ్డు విషయమై రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగి రెవిన్యూ అధికారులు జాప్యం చేస్తున్నారని ఇట్టి విషయమై రెండు మూడు రోజుల్లో కబ్జా గురైన స్మశాన వాటిక రోడ్డు మరియు అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడను తొలగించి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేపట్టకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఈ సందర్భంగా సిలివేరు శ్రీకాంత్ తెలిపారు

## గౌడ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

- నూతన అధ్యక్షుడు బబ్బురి మనోజ్ కుమార్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 27,(పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా బబ్బురి మనోజ్ కుమార్, ఉపాధ్యకులుగా నల్లమాస మనోజ్ కుమార్, ఆలేటి నవీన్, ప్రధాన కార్యదర్శిగా నల్లమాస ప్రవీణ్,కార్యదర్శిగా బబ్బురి మధు,కోశాధికారిగా శిగ సుధాకర్,కల్చరల్ కో- ఆర్డినేటర్లు గా శిగ శ్రీనాథ్,కోల భాను,సోషల్ మీడియా కోఆర్డినేటర్లు గా రంగు జాంహగీర్, కోల భువన్, బాలాజీ, సంఘం గౌరవ సభ్యులుగా మల్లం శ్రీనివాస్,శిగ సాయి,శివ దయాకర్,మాటూరి నాగరాజ్,రంగు మహేష్, సంఘం ముఖ్య సలహాదారులుగా యావగాని వెంకటేష్,నల్లమాస శివ, నల్లమాస మహేష్ బబ్బురి సాయినాథ్,కోల భరత్ లను గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నూతన అధ్యక్షుడు బబ్బురి మనోజ్ కుమార్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన రఘును ఘనంగా సన్మానించిన ప్రముఖులు...





**హుజురాబాద్,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాలలో జరిగిన జాతీయ మాస్టర్స్ గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలను హైమర్ త్రో 35o విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచి కాంస్య పథకాన్ని గెలుపొందగా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామస్తులు శనివారం సాయంత్రం గ్రామపంచాయతీ ఆవరణంలో అభినందన సభను ఏర్పాటు చేశారు, అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, పాల్గొని రఘుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘు నిరుపేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు అభ్యసించి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎంపికై జీవనం కొనసాగిస్తున్న తరుణంలో ఇటీవల మాస్టర్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభను కనబరిచి పథకం సాధించడం



చెల్పూర్ గ్రామానికి కాకుండా ఈ రాష్ట్రానికి గర్వకారణమని కొనియాడారు, సింగపూర్ లో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొని పథకాలు సాధించాలని కోరారు. నేటి సమాజంలో యువకులందరూ ముందుకు మత్తు పానీయాలకు డ్రగ్స్ కు గంజాయికి అలవాటు పడుతున్న తరుణంలో రఘు క్రీడల్లో పథకాలు సాధించడం గర్వకారణమని తెలుపుతూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని యువకులకు పిలుపునిచ్చాడు. యువకులు వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రుల కలలు కన్నా కళలను సహకారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జయ భారతి విద్యాసంస్థల చైర్మన్ ప్రతాపరెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ ప్రభు, వంతడుపుల బాబు, జైపాల్ రెడ్డి, వేల్పుల రత్నం,జకర్యా, సాయిబాబా, పంజాల కృష్ణమూర్తి, కోడిగుటి ప్రవీణ్, సదానందం,సమ్మెట సంపత్, మొలంగూరి ప్రభాకర్, దయాకర్,గన్ను అశోక్, రామ్ రాజలింగం,రాజేశ్వర్, శనిగరం రవి, ఆకునూరి రవీందర్, వంతడుపుల రమేష్,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు భద్రతా చట్టం అమలుకు

# కేంద్రంపై ఒత్తిడి తేవాలి

- సదస్సులో పాల్గొన్న ఎన్‌యుజెఐ

జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 27, (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టులకు భద్ర చట్టం అమలు చేసేందుకు కేంద్రం పై ఒత్తిడి తేవాలని నేషనల్జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) (ఎన్ యుజెఐ) కార్యవర్గ సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ప్రతినిధులు సూచించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్‌పట్టణంలో ఈనెల 26,27 తేదీలలో ఎన్ యు జె ఐ జాతీయకార్యవర్గ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగాని, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల,జాతీయ కార్యదర్శిమెరుగు.చంద్రమోహన్,టిఎస్ కెయు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ తదితరులు ఈ మేరకు సూచన చేశారు.ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలోజర్నలిస్టులో గత దశాబ్ద కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ జెయు ఆధ్వర్యంలో పలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు దాడులకుగురవుతున్నారని వివరించారు.దీంతో జర్నలిస్టులకు భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకొని జర్నలిస్టుల భద్రతా చట్టాన్ని రూపొందించిఅమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు సమావేశంలో కోరారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులసంక్షేమాల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో టిఎస్‌జెయు సభ్యులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ ను యూనియన్ నిధుల ద్వారా అందజేస్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని వారి డిమాండ్ చేశారు.అదే విధంగాఅర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలని కోరారు.ఇందుకోసం ఎన్ యుజె (ఐ)ఆధ్వర్యంలో పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు.ఈ మేరకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ శర్మ, త్రియుగ్ నారాయణలకు వినతి పత్రం సమర్పించారు. దేశంలోని 29 రాష్ట్రాల ఎన్ యుజె (ఐ) ప్రతినిధులు,ఆయా రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## గృహ కార్మికులకు కేంద్ర కార్మిక చట్టాన్ని రూపొందించాలి





**ముంబై ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** శనివారం ముంబై దాదార్లోని అంబేద్కర్ భవనంలో మహారాష్ట్ర రాష్ట్ర సమన్వయ కమిటీచే దేశంలో గృహ కార్మికుల కోసం కేంద్ర చట్టం రూపొందించాలని 29 జనవరి 2025నాటి సుప్రీంకోర్టు ఆదేశాన్ని అమలు చేయాలంటూ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సదస్సుకు 28జిల్లాల నుంచి 2000 మంది గృహ కార్మికుల ప్రతినిధులు హాజరయ్యారు. సర్వ శ్రమిక్ సంఘటన కార్మిక నేత కామ్రేడ్ ఉదయ్ భట్ అధ్యక్షత వహించగా పలు జిల్లాల ప్రతినిధులు ప్రసంగించారు. సభకు శివసేన (యు.టి.బి) ఎమ్మెల్యే మహేష్ సావంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశంలో సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం ఏప్రిల్ 26 నుంచి జూలై 31 వరకు 3నెలల వ్యవధిలో దేశవ్యాప్తంగా గృహ మహిళ కార్మికుల కోసం "కేంద్ర కార్మిక చట్టాన్ని" రూపొందించడానికి కార్మిక మంత్రిత్వ శాఖ, మహిళా శిశు, మహిళా సాధికారత శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖలతో కూడిన సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలి. 4కేంద్ర కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న "ప్రజా భద్రతా చట్టం" బిల్లును వెంటనే రద్దు చేయలాంటు 3తీర్మానాలు ఆమోదించారు. సామాజిక భద్రతలో భాగంగా రాష్ట్రంలోని 13జిల్లాల్లో 5000 మంది గృహ కార్మికులపై నిర్వహించిన సర్వే యొక్క "విశ్లేషణ నివేదిక"ను స్థానిక ఎమ్మెల్యే సావంత్ విడుదల చేశారు. నిర్వాహకులు సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం దేశవ్యాప్తంగా గృహ కార్మికుల కోసం కేంద్ర కార్మిక చట్టాన్ని తీసుకురావాలని తమతమ సంబంధిత నియోజకవర్గాల్లోని ఎంపీలను సంప్రదించాలని పిలుపునిచ్చారు. "మా ఎంపీ నిబద్ధత కలిగిన ఎంపీ" అంటూ రాబోయే 3నెలల్లో ఈ ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు. ఇందులో జ్ఞానేష్ పాటిల్, రాజు వంజరే, సంతోష్ విభూతే, శాంతై ఖోట్, సుజాత భోంగాడే, కాశీనాథ్ నఖాటే, అనితా గోర్, విద్యా స్వామి, మీరా సక్పాలే, పుష్కరరాజ్ శిర్ధంకర్, సంతోష్ థోరట్ పాల్గొన్నారు.

## పశువుల దొంగలు అరెస్ట్... జైలుకు తరలింపు...

**కురవి, ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలాల్లో గత కొద్ది రోజుల నుండి కొంత మంది వ్యక్తులు కురవి,మహబూబాబాద్ మండల గ్రామాల్లో పశువులను దొంగిలించి అమ్ముకొని వాటితో వచ్చే డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్న వ్యక్తులను పోలీస్ లు అరెస్ట్ చేసారు.పక్కా సమాచారం తో కురవి పోలీసులకు నేరడ క్రాస్ రోడ్డు వద్ద మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్వయ్య,కేసముద్రం ఎస్సై జి. కరుణాకర్, కురవి సిబ్బంది ఏఎస్సై వెంకన్న, పోలీస్ కానిస్టేబుల్స్ రమేష్,కాశీరం,రమేష్, బాబు తో వాహన తనిఖీలు చేస్తుండగా అక్కడ నెల్లికుదురు నుండి కురవి వైపుకు వస్తున్న అశోక్ లీల్యాండ్ వెహికల్ B.No TS-26-T-9193 అనే నెంబర్ గల బండి పోలీస్ లను చూసి వెనుకకు తిప్పుకొని వెల్లుతుండగా పోలీసులు గమనించి ఆ వాహనాన్ని అపి తనిఖీ చేయగా అందులో ఒక ఆవు,ఒక గేదె వుంది.పశువులను ఎక్కడ కొన్నారనీ ఎందుకు ఆపకుండా పారిపోతున్నారని వారిని ప్రశ్నించగా వారు పొంతనలేని సమాధానాలు చెపుతుండటం తో వారిని విచారించగ అందులో కురవి మండలానికి చెందిన నలుగురు వ్యక్తులు, ఒకరు నెల్లికుదురు మండలం చెందిన వ్యక్తి మొత్తం అయిదుగు కలిసి గత సంవత్సరం నుండి చుట్టూ ప్రక్కల ఏరియా లో పశువులను దొంగతనం చేసి అమ్ముకుంటూ వచ్చిన్న డబ్బులను వారి జల్సాలకు వాడుకుంటున్నట్లు చెప్పడం జరిగింది.వారిపై క్రిమినల్ కేసు ఫైల్ చేసి ఒక ఆవు,ఒక గేదె ను రికవరీ చేసి,పశువులు తరలిస్తున్న అశోక్ లేయలాండ్ వాహనాన్ని జప్తు చేసి జైల్ కు తరలించడం జరిగింది.ఇలాంటి నేరాలను ఎవరైనా పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని పోలీసులు తెలిపారు..

# భూ భారతి చట్టంతో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం

● భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు ● ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం

● ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుంది

● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**మహబూబాద్ జిల్లా, సీరోల్ ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఆదివారం సీరోలు మండలకేంద్రం లోని కాంపెల్లి రైతు వైదికలో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ గీతం ఆలపించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, భూభారతి నూతన చట్టంలోని అంశాలు చదివి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగతా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాడిన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి. ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస నారాయణమూర్తి,ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జమ్మూ ఉగ్ర దాడి దేశ ప్రజలనే కలిచివేసింది

● జవహర్ నగర్ ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నిర్వహించిన సంతాప కార్యక్రమంలో స్పష్టం చేసిన ఎం.డి.పాషామియ ● అదాల్ హుసేన్ మానవత్వం అందరికి ఆదర్శం ● సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని నమ్మి, ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ● పాకిస్థాన్ దేశ సరిహద్దుల మధ్య మరియు మధ్య భారతదేశంలో నెలకొన్న ఉద్రిక్తతల నివారణకు శాంతియుత చర్యలే పరిష్కారానికి మార్గం






**జవహర్ నగర్,ఏప్రిల్ 27(పిసిడబ్ల్యూ న్యూస్):** హిందు ముస్లిం తగాదగా చిత్రించే కుట్రలో బాగమే 2025, ఏప్రిల్-22, మంగళవారం రోజు జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం, బైసారన్ లో జరిగిన ఉగ్రవాదులు జరిపిన దాడి అని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మరియు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.డి.పాషామియా స్పష్టం చేశారు. చెన్నాపురం, దేవేందర్ నగర్, కాప్రా, మేడ్చల్ లో ఆదివారం రోజు 2025, ఏప్రిల్-27 న జమ్మూకాశ్మీర్ లో ఉగ్ర దాడికి గురై మరణించిన వారి స్మృతిలో బాగంగా ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం టి. కాలేషా అధ్యక్షతన జరిగింది. దేశ ప్రజలను కలిచివేసే ఇలాంటి చర్యలను మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిన ఘటనగా చూడాలని మహ్మద్ పాషామియా విజ్ఞప్తి చేశారు. ఉన్మాద భరితమైన ఈపైశాచిక దాడిలో 28 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపి, మరో ఇరవై మంది తీవ్రంగా గాయపడడానికి కారణమైన లష్కరే ఏ తోయిబా అనుబంధం అయిన రెసిస్టేన్స్ ఫ్రంట్ తీవ్రవాద సంస్థ జరిపిన అమానుష, దుర్మార్గమైన కాల్పులను మరియు మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో తమ నివాస ప్రాంతాల నుండి బలవంతంగా వెళ్ళగొట్టెందుకు గత పదిహేను నెలలుగా కేంద్ర మిలటరీ బలగాలు ఆదివాసి ప్రజలపై చేపడుతున్న అమానీయమైన హత్యకాండను కూడ ముస్లిం కమిటీ ఖండిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి జీవించే హక్కును కల్పించిందని, దానిని కాలరాచే హక్కు ఎవరికి లేదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఉగ్ర కాల్పులను సహితం లెక్కచేయకుండా పర్యాటకులను కాపాడే క్రమంలో అదాల్ హుసేన్ తన ప్రాణాలనే బలిచేశాడని, ఇదే మనిషిని మనిషిగా గుర్తించే మానవత్వం అని పేర్కొన్నారు. ఇలాంటి మానవత్వ స్పృహతోనే కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలందరు ఉగ్ర భూతానికి వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏ మతం వారైన మతాన్ని అడ్డుపెట్టుకుని ఉన్మాద, చర్యలకు పాల్పడితే అది ఉగ్రవాద ప్రేరేపిత, దేశ ప్రజల విచ్ఛిన్నతకు, అశాంతికి పాల్పడే సంస్థగా చూడాలని, అలాంటి సంస్థలను బలంగా తిరస్కరించాలని కోరారు. అటు పాకిస్థాన్ సరిహద్దుల్లో, జమ్మూకాశ్మీర్ ప్రజల్లో నెలకొన్న భయాల తొలగింపుకు మరియు మరోవైపు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిషా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో జరుగుతున్న మారణహోమ నివారణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే శాంతియుత మార్గల ద్వారా యుద్ధ ప్రాతిపదికన తగిన చర్యలు, శాంతి చర్చలు చేపట్టి, దేశ ప్రజల మనసులను గెలుచుకోవాలని బీజేపీ ప్రభుత్వానికి పాషామియా విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుండి మినీ స్విడ్జర్లాండ్ గా పిలవబడుతున్న జమ్మూకాశ్మీర్ ప్రకృతి పర్యావరణ అందాలను తిలకించడానికి వచ్చి, ఉగ్ర భూతానికి బలైన వారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈపై కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు చెందిన నేతలు సిపిఎం నగేష్, శివన్నారాయణ, వెంకటాద్రి, ఇఫ్టూ షేక్ షావలి, బడిగే వెంకటేష్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ వి.ప్రవీణ్ కుమార్, భహుజన సత్త బండకింది సింగరయ్య గౌడ్, పిఓడబ్ల్యూ(విముక్తి) పి.సునీత, చైతన్య మహిళాసంఘం అల్లూరి సావిత్రి, కవి, రచయిత ఎస్.కె.మీరా, రిపోర్ట్ కొన్నె వేణు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, బహుజన రక్షణ సమితి జావేద్, టివిఐవి మబ్బుబాలు, కమిటీ సభ్యులు సైయద్, వహీద్, అనీఫ్, జమాల్, ముర్తుజా, అజ్మాతుల్, మహ్మద్ శోహెల్, షేక్ షరీఫ్, యూసూఫ్, పుత్లీబీ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. **కరపత్రాల ఆవిష్కరణ:** ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ జమ్మూ ఉగ్ర దాడిని నిరసిస్తూ ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమం అనంతరం తెలంగాణలో జరిగే 72 వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలనే కరపత్రాలను చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సావిత్రి ప్రసంగిస్తూ స్త్రీల వ్యక్తిత్వాన్ని, వారి ఆత్మభిమానాన్ని దెబ్బతీసే స్త్రిల అందాల పోటీలను బలంగా తిరస్కరించాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేఖ వేధిక ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# నామినేటెడ్ పదవుల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం ఇవ్వాలి...




● రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ● స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బూత్ స్థాయిలో మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేయాలి ● జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి



**కరీంనగర్,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో నిర్వహించిన జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశానికి రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సునీతారావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ బలోపేతం కోసం నేతలు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది, అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి సునీత రావు, మాట్లాడుతూ మహిళా సాధికారత సాధన కోసం శక్తి వంచన లేకుండా పోరాడాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని, మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలో ప్రధానమంత్రి, రాష్ట్రపతి లాంటి ఉన్నతమైన స్థానాలలో మహిళలకు స్థానం కల్పించి ఘన చరిత్ర సృష్టించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కష్టపడ్డ మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను గుర్తించి జిల్లా స్థాయిలో వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ఏఐసిసి సెక్రెటరీ ఈ విశ్వనాథన్ గారిని కోరినారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు పలు మండలాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల సందర్శించిన సివిల్ సప్లయ్ టెక్నికల్ అధికారి

**యాదాద్రి,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం,సర్వపల్లి గ్రామాల్లోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలును ఆదివారం రోజున సందర్శించిన సివిల్ సప్లయ్ టెక్నికల్ అధికారి సోమేశ్వర్. వారు మాట్లాడుతూ మార్కెట్లు నం దు రైతులకు సమస్యలు లేకుండా చూసుకోవాలి అని అన్నా రు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు పలు సూచనలు ఇచ్చారు.

## శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం





**యాదాద్రి,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని స్థానిక జగదేపూర్ చౌరస్తా ప్రగతి నగర్ లో ఆదివారం రోజున శ్రీ శ్రీనివాస కిడ్నీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ బానోతు మాట్లాడుతూ శిబిరానికి పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి దాదాపుగా 200 మంది పేషెంట్లు హాజరయ్యారని మరియు వారందరికీ ఉచితంగా రక్త మరియు మూత్ర పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేసమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భువనగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని ఇలాంటి సేవలు భవిష్యత్తులో చేస్తామని తెలిపారు. డా. నితిన్ షాహ్, సునీల్ కుమార్, మనోజ్, చక్రి, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌కు రివార్డు...

- డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న పెండ్యాల దేవేందర్



**మహబూబాబాద్,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు . ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు. సి ఐ పెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు శుభాకాంక్షలు తెలిపారు...

## ఆలేరు మండల ప్రజలకు పోలీసు వారి సూచనలు

**- ఆలేరు ఎస్సై కోమండ్ల రజనీకర్ రెడ్డి**



**యాదాద్రి,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రతి సంవత్సరం వేసవికాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయి వేసవి సెలవులు కావడంతో చాలామంది సోంతూర్లకు, విహరయాత్రలకు, తీర్థా యాత్రలకు,వివాహ కార్యక్ర మాలకు వెళ్తుంటారు. వేసవిలో ఉడకపోతకు ఆరుబయట నిద్రిస్తుంటారు ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతారు ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో ఆరుబయట నిద్రించేవారు విలువైన ఆభరణాలు ధరించకూడదని ఊరికి వెళ్లిన సమయంలో పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విలువైన వస్తువులు ఆభరణాలు నగదు ఇంటిలో ఉంచరాదని ఇంటి లోపల బయట లైట్లు వేసి ఉండాలి టూరు వివరాలను సోషల్ మీడియాలో షేర్ చేయకూడదు. మహిళలు ఒంటరిగా బయటికి వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి అపరిచిత వ్యక్తుల కదిలికలపైన అనుమానం వస్తే డయల్ 100 లేదా 112 లో టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి సంప్రదించాలి. బ్యాంక్ అకౌంట్, ఏటీఎం కార్డులో ఓటీపీ వివరాలు ఎవరికీ చెప్పవద్దు అని ఆలేరు మండల ప్రజలకు ఎస్సై కోమాండ్ల రజనీకర్ రెడ్డి సూచించారు.

## ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు






**యాదాద్రి,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి బిఆర్ఎస్ సభకు బయలుదేరిన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.పల్లె పల్లెనా గులాబీ జెండాలను ఎగురవేయడంతో గుబాళించిన గులాబీ జెండాలు. ప్రతి దారి గులాబీ మయమై వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వైపు పయనమై బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు. గ్రామాల్లో అంతటా ఇంటి పండుగలా సంబరాలు. కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల నుంచి కదులుతున్న గులాబీ దళాలు 25వసంతాల బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని చరిత్ర చెప్పుకునేలా విజయవంతం చేయబోతున్న తెలంగాణ ప్రజానీకం. జై తెలంగాణ అంటూ బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.

## భారీ వర్షంతో తడిసిన ధాన్యం



**యాదాద్రి,ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్, వలిగొండ మండలాల్లో ఆదివారం రోజు ఉదయం ఉరుములు మెర్పులతో కూడిన భారీ వర్షం కురుసింది. ఈ వర్షానికి ఆరుగాలం కష్టపడి పంట పండించిన అన్నదాతలు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోకి తరలించి కొనుగోలు చేసే సమయానికి భారీ వర్షాలు కురవడంతో ధాన్యం తడిసి ముద్దయ్యాయి. కష్టపడి పండించిన పంట నీటి పాలు కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అగమ్యగోచరంగా ఉన్నారు.చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ లు మార్కెట్ల తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.



# మేడే లోపు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచండి...

**● ఏప్రిల్ 30 సింగరేణి హెడ్ ఆఫీస్ వద్దన నిరసన దీక్ష, మహా ధర్నాను జయప్రదం చేయాలి**






**గోదావరిఖని,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆదివారం రోజున సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచాలని ప్రధాన డిమాండ్ తో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జె. ఎ. సి రామగుండం రీజియన్ సమావేశాన్ని గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. జేఏసీ నాయకులు CITU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు,IFTU రాష్ట్ర అధ్యక్షులు కే విశ్వనాథ్ TUCI రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్,TCKS అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ AIFTU రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ TNTUC అనుబంధ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు సంగేమ్ రాజు నాయకులుపాల్గొని మాట్లాడారు. సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద భారీ నిరసన దీక్ష మహా ధర్నాను నిర్వహించాలని చేసిన నాయకత్వం ఉమ్మడిగా కలిసి నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ అనేకసార్లు సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వానికి, కోల్ బెల్ట్ ఏరియా శాసనసభ్యులకు, ప్రజాప్రతినిధులకు, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని కోరుతూ ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ జీతాలు పెంచకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. ప్రపంచ కార్మికుల పండగ అయిన మేడే సందర్భంగా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. వేతనాల పెంపుదల కోసం టీజెఎస్ నాయకులు మరియు ఎం. ఎల్. సి కోదండరాం మరియు కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, సహకారంతో వారి సమక్షంలో హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో సి, ఎం. డి ఎన్ బలరాం నాయక్ ని జె. ఎ. సి ప్రతినిధిబృందం కలిసి వినతి పత్రం అందజేసి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలపై చర్చించి నెల రోజులు కావస్తున్నా సరైన సమాధానం కార్మిక వర్గానికి నాయకులకు చెప్పలేదని వారన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మరియు జనక్ ప్రసాదు సింగరేణిలో కాంటాక్ట్ కార్మికులకు గత అనేక సంవత్సరాలుగా అన్యాయం జరుగుతుందని అన్యాయాన్ని సరిచేయాలని వారి వేతనాలను పెంచేందుకు, వైద్య సదుపాయం సెలవులు , క్యాంటిన్, తదితర చట్టబద్ధ సౌకర్యాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సి, ఎం. డి గ ని కోరారనీ వారు అన్నారు.దీనిపై మాట్లాడుతూ సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల శ్రమ ఉన్నదని వారి జీతాలను పెంచడానికి సింగరేణి యాజమాన్యం కూడా సిద్ధంగా ఉన్నామని అని చెప్పినప్పటికీ నేటికీ జీతాల పై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఈ ధర్నా చేస్తున్నామని జేఏసీ నాయకులు ప్రకటించారు. గతంలో అనేకసార్లు జి. ఒ ప్రకారం వేతనాన్ని చెల్లిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం నూతన జి.ఒ ఇచ్చిన వెంటనే దానిని అమలు చేస్తామని చెప్పి రోజులు, నెలలు గడుస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం పెంచే ప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇ.ఎస్.ఐ అమలుకు డబ్బులు చెల్లించామని త్వరలోనే ఇఎస్ఐ సౌకర్యాన్ని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రారంభిస్తామని, క్యాంటిన్ సౌకర్యం పండగ సెలవులు తదితర చట్టపరమైన సౌకర్యాలను అమలుకు చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్టిపిసి, ఐటిసి లతో సహా అనేక ప్రభుత్వ, ప్రైవేటు రంగ పరిశ్రమలలో జి.ఒ లకు అదనంగా 3 వేల నుండి 5 వేలవరకు వేతనాలను చెల్లిస్తున్నారని , కోల్ ఇండియాలో కూడా జి. ఒ కు అదనంగా రోజుకు 724 /- లు చెల్లిస్తున్నారని కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల విషయంలో సింగరేణి సానుకూలంగా ఉన్నందున సింగరేణిలో కూడా జి. ఒ కి అదనంగా వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.జి.ఒ కి అదనంగా వేతనాలు చెల్లించె విషయమై అధ్యయనం చేయించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామి ఇచ్చారనీ ఆ హామీలు ఎక్కడ ఉన్నాయో సింగరేణి యాజమాన్యం సమాధానం చెప్పాలని అన్నారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం లో సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడి జీతాలు వెంటనే పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఒకరోజు నిరసన దీక్ష వారి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు జేఏసీ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నాయకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలోసింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు, వేల్పుల కుమారస్వామి మేదరి సారయ్య, చిటికెల రాజలింగం పాల్గొన్నారు.

# కూల్ డ్రింక్స్ మానేద్దాం సహజ పానీయాలే సేవిద్దాం

**● జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి**





**నర్సంపేట, ఏప్రిల్ 27 (పీసీడబ్ల్యూ న్యూస్):** జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మోతె ఇంద్రసేనారెడ్డి అధ్యక్షత వహిస్తూ రిబ్బన్ కట్ చేసి, సహజపానీయాలతో మనం ఆరోగ్యంగా ఉంటామని, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, షర్బత్,రాగి మాల్టు లాంటి సహజపానియాలు తాగాలని,అనారోగ్యం పాలు చేసే కూల్ డ్రింక్స్ ను మానివేయమని జనవిజ్ఞాన వేదిక విజ్ఞప్తి చేస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు, నేటి ఉచిత మజ్జిగ పంపిణీ కరపత్రాల ప్రచురణకర్త డాక్టర్ వి ఎం జయుడు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రపంచం మొత్తంలో ఒక సంవత్సరానికి రెండు కోట్ల టన్నుల రసాయనాలను కూల్ డ్రింక్స్ రూపంలో ప్రజలు తాగుతున్నారు ప్రతి లీటరు కూల్డ్రింకులో 0.0180 మి. గ్రా. క్రిమిసంహారక మందులు ఉన్నాయని మనదేశంలోని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ అనే సంస్థ బయటపెట్టింది.సి.ఎస్. ఈ నిర్ధారణ ప్రకారం ఇలాంటి క్రిమిసంహారక మందుల మోతాదు 0.0005 మి. గ్రా. మించకూడదు. కానీ అది 36 రెట్లు ఎక్కువగా ఉన్నాయి. అందుకే ప్రాణాంతకమైన కూల్ డ్రింక్స్ ని తాగకూడదన్నారు. జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రటరీ సుధాకర్ కూల్ డ్రింక్స్ తాగడం వల్ల నష్టాలను వివరిస్తూ..ఈ శీతల పానీయాలలో ఫ్రక్టోస్ వల్ల అధిక రక్తపోటు,మధుమేహం వచ్చే అవకాశం ఉందని, ఈ శీతల పానీయాలలో పాస్ఫారిక్ ఆమ్లం వాడడం వల్ల అస్టియో ఫ్లోరోసిస్, లివర్ ఫ్లోరోసిస్ వచ్చే అవకాశం ఉందని, వీటిలో కలిపే సోడియం బెంజాయిట్ అనే ప్రెజర్వేటివ్ రసాయనం కణాల్లోని డి.ఎన్.ఏ పై ప్రభావం చూపడమే కాకుండా కణ వ్యవస్థను నష్టం కలిగిస్తుందన్నారు. ఈ కూల్డ్రింక్స్ తాగడం వల్ల కిడ్నీలలో రాళ్లు ఏర్పడతాయి. వీటిలో ఆసిడ్ వల్ల కడుపులో ఎసిడిటీ మరియు జీర్ణ వ్యవస్థలో సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. చెకుముకి కన్వీనర్ ఎం.డి రాయబోస్ మాట్లాడుతూ కేరళలోని ప్లాచి మాడ రాజస్థాన్లోని కాలాడేరా ప్రాంతాల్లోనూ కోకా కోల తయారీ కర్మాగారాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి వ్యవసాయం తీవ్రంగా దెబ్బతింది. వ్యర్థ పదార్థాల విసర్జన వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలయ్యారు అన్నారు. గౌరవ అధ్యక్షులుగా పెండం భాస్కర్ మాట్లాడుతూ ఆరోగ్యపరంగా, ఆర్థికంగా,సామాజికంగా ఎంతో నష్టాన్ని కలిగించే కూల్డ్రింక్స్ మాయలో పడకండి అని మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో హాజరైన ప్రజలనుదేశించి అన్నారు. ఉపాధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ సహజపానియాలతోనే దాహాన్ని తీర్చుకుందాం కూల్ డ్రింక్స్ పై మొహాన్ని వదులుకుందాము అన్నారు. నర్సంపేట మండల ప్రధాన కార్యదర్శి నవీన్ తక్కువ ఖర్చుతో ఆరోగ్యాన్ని పెంపొందించుకుందామని, ఎక్కువ ఖర్చుతో కూడుకొని అనారోగ్యం పాలు చేసే కూల్డ్రింక్స్ ని మానేద్దాం అన్నారు. ఇకముందు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ఎవరైనా మనసున్న,దాతృత్వం కలిగిన వారు ముందుకొచ్చి జనవిజ్ఞాన వేదికకు తోడ్పాటును అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో లీడ్ లైబ్రరీ వ్యవస్థాపకులు రవి కుమార్, ఫిజియోథెరపీ డాక్టర్ భరత్, సారంగపాణి, సాంబయ్య, హెడ్ కానిస్టేబుల్ అంగోత్ వీరన్న కిరణ్, జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా సంస్కృతిక కన్వీనర్ సిహెచ్ యాకయ్య, జెవివి గూడూరు మండల బాధ్యులు సోమ రవి,జగన్ రెడ్డి,కావేరి, జెవివి జిల్లా కార్యదర్శి డి.కిరియా మరియు సుమారుగా 800 మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు.

# పహల్గాం ఘటనకు భద్రతా వైఫల్యమే కారణం

**- అమిత్ షా వెంటనే దిగిపోవాలి...**
**- సంవిధాన్ పాదయాత్రలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్...**




**తిమ్మాపూర్,ఏప్రిల్27(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదుల ఘాతుక చర్యకు భద్రతా వైఫల్యమే కారణమని, ఇందుకు బాధ్యతవహిస్తూ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోఆదివారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వనాథ్ పెరుమాళ్ మాట్లాడుతూ పర్యాటక ప్రాంతమైన పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడి ఇద్దరు విదేశీయులతో సహా 28 మంది అమాయకులను పొట్టనబెట్టకున్న ఘటనకు ముమ్మాటికీ భద్రతా వైఫల్యమే కారణమని స్పష్టం చేశారు. అత్యంత అమానవీయమైన ముష్కరుల దుశ్చర్యను కాంగ్రెస్ పార్టీ నిర్వంద్వంగా ఖండిస్తోందని, ఇదే క్రమంలో భద్రతా చర్యల్లో కేంద్రం డొల్లతనాన్ని ప్రశ్నిస్తోందన్నారు. గాంధేయవాదం, అంబేద్కర్ సిద్ధాంతాలపై కేంద్రం దాడి చేస్తోందని, పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను సమాజం క్షమించదన్నారు. ఇందుకు అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ గాంధేయ మార్గంలో నడుస్తుంటే కేంద్రంలోని బీజేపీ సర్కారు గూండా రాజకీయం చేస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. మానకొండూర్ నియోజకవర్గం అద్భుతంగా ఉందని, ఇక్కడి ప్రజలను చూస్తుంటే ముచ్చటేస్తుందని విశ్వనాథన్ పెరుమాళ్ అన్నారు. ఇందుకు తగ్గట్టుగానే మానకొండూర్ ఎమ్మెల్యే ఉన్నారని, ఎప్పుడూ చిరునవ్వుతో ప్రజలను ఆనందింపజేస్తున్నారని ఆయన కొనియాడారు. హక్కులు కాలరాస్తున్న బీజేపీ : డాక్టర్ కవ్వంపల్లి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ రాజ్యాంగపరమైన హక్కులను కాలరాస్తోందని విమర్శించారు.ఎన్నికలప్పుడు ప్రజల్లో భయభ్రాంతులకు గురిచేయడం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో హింసను ప్రేరేపిస్తోందని,అందులో భాగంగానే మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఎన్నికల వేళ అల్లర్లు సృష్టించి రాజకీయ లబ్ధిపొందాలని బీజేపీ ప్రయత్నిస్తోందని, గోద్రా ఘటన నుంచి ఇప్పటి వరకు జరిగిన అనేక సంఘటనలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంటులో అవమానించడమే కాకుండా 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్నే మార్చేందుకు కుట్రపన్నారని విమర్శించారు. గాంధీని చంపిన గాడ్సేను మహనీయునిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం అత్యంత దుర్మార్గమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. బీజేపీ వల్ల పొంచి ఉన్న పెను ముప్పు నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ పాదయాత్రలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, జై బాపు, జై అంబేద్కర్, జై సంవిధాన్ కార్యక్రమం జిల్లా కోఆర్డినేటర్ నామిండ్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బూదారపు శ్రీనివాస్, ఎస్.కొండల రావు, కొత్త తిరుపతిరెడ్డి, బుడిగె కొండయ్య, సిరిగిరి రంగారావు, దావు సంపత్ రెడ్డి, దొంత శ్రీనివాస్, చెన్నబోయిన రవి, కంది లక్ష్మినారాయణ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి,పోలు రాము, రమేశ్, కాసర్ల సంపతి, నందగిరి రవీంద్రచారి, మర్రి ఓదెలు యాదవ్, కొమ్మెర రవీందర్ రెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోల్పోయిన శ్రీనిధి శెట్టి



కర్ణాటకకు చెందిన నటి శ్రీనిధి శెట్టి. 2018లో విడుదలైన కెజిఎఫ్సి నిమా ద్వారా హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు భారీ కలెక్షన్లు కూడా సాధించింది. ధనిక కుటుంబానికి చెందిన అమ్మాయి పాత్రలో నటించి తన నటనా ప్రతిభను చూపించారు. ఈ సినిమాలో యష్, శ్రీనిధి శెట్టిల కెమిస్ట్రీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కెజిఎఫ్ చాప్టర్ 2లో వీళ్లిద్దరు మళ్ళీ కలిసి నటించారు. ఈ సినిమా కూడా వసూళ్ల పరంగా, విమర్శకుల ప్రశంసలు పొందింది. ఈ సినిమా తర్వాత, 'కోబ్రా' సినిమా ద్వారా తమిళంలో పరిచయమయ్యారు శ్రీనిధి శెట్టి. . విక్రమ్‌కు జంటగా నటించారు. ఈ సినిమా పెద్దగా ప్రభావం చూపలేదు. అయినప్పటికీ ఆమెకు ఆదరణ తగ్గలేదు. ప్రస్తుతం తెలుగులో హిట్: ది థర్డ్ కేస్ సినిమాలో నానికి జంటగా నటిస్తున్నారు. ఈ సినిమా మే 1న విడుదల కానుంది. అలాగే తెలుసు కథా అనే సినిమాలో కూడా నటిస్తున్నారు. కిచ్చా 47 సినిమాలో కూడా నటిస్తున్నారు. నాని సినిమా ప్రమోషన్ ఈవెంట్స్‌లో పాల్గొంటున్నారు. ఈ ఈవెంట్‌లో శ్రీనిధి శెట్టి మాట్లాడిన మాటలు చాలా మంది దృష్టిని ఆకర్షించాయి. రామాయణం' సినిమాలో తాను నటించలేకపోవడానికి యష్ కారణమని చెప్పారు. 'రామాయణం' సినిమాలో సీత పాత్ర కోసం జరిగిన ఆడిషన్‌లో శ్రీనిధి కూడా పాల్గొన్నారట. ఈ ఆడిషన్‌లో తన నటన నిర్మాతలకు నచ్చిందట. కానీ, కెజిఎఫ్ సినిమాలో హీరోగా నటించిన యష్ 'రామాయణం' సినిమాలో రావణుడిగా నటిస్తున్నారు.

## రాత్రికి రాత్రే స్టార్ హీరో మూవీ నుంచి ఐశ్వర్యారాయ్ అవుట్, షూటింగ్ లో అంత పెద్ద గొడవ జరిగిందా



ఆ సినిమా 'చల్తే చల్తే'. అజీజ్ మీర్జా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్, రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాలో మొదట ఐశ్వర్య రాయ్‌ను ఎంపిక చేశారని చాలా తక్కువ మందికి తెలుసు. ఆమె షూటింగ్ కూడా మొదలుపెట్టారు. కానీ మొదటి రోజు షూటింగ్ తర్వాత ఆమెను తీసేశారు. ఇప్పుడు దర్శక నిర్మాత అజీజ్ మీర్జా 'చల్తే చల్తే' నుంచి ఐశ్వర్యను తొలగించడానికి గల కారణాన్ని వెల్లడించారు. రేడియో నాషాతో మాట్లాడుతూ, "మేము ఆమెతో (ఐశ్వర్య) 'ప్రేమ్ నగరియా' పాటను మాత్రమే చిత్రీకరించాం. ఒక్క రోజు షూటింగ్ మాత్రమే." అయితే, ఆ తర్వాత ఐశ్వర్య స్థానంలో రాణీ ముఖర్జీని తీసుకున్నారు. ఐశ్వర్యను ఎందుకు తీసేశారని అజీజ్ మీర్జాను అడిగినప్పుడు, ఆయన సరైన సమాధానం చెప్పలేదు. "నాకు తెలియదు... ఇది దురదృష్టకరమైన రంగం..." అని ఆయన అన్నారు. ఆ తర్వాత ఆయన ఆగిపోయారు. మళ్ళీ అడిగినప్పుడు, ఆయన ఐశ్వర్య, సల్మాన్ ఖాన్ సంబంధం గురించి ప్రస్తావించారు. సల్మాన్ 'చల్తే చల్తే' సెట్‌లో గొడవ చేశాడని, దాని వల్ల ఐశ్వర్యను తీసేశారని ప్రచారం జరిగింది.

ఐశ్వర్యను తొలగించాలనే నిర్ణయం అందరూ కలిసి తీసుకున్నదని అజీజ్ మీర్జా చెప్పారు. "నిర్మాతగా నా చేతులు కట్టుకుని ఉన్నాయి. నేను ఒక్కడినే నిర్మాత కాదు. ఇది 10-11 మంది కలిసి తీసుకున్న నిర్ణయం. ఐశ్వర్య చాలా ప్రొఫెషనల్. కానీ మేము ఈ విషయంలో కాస్త బాధపడ్డాం." అని ఆయన అన్నారు. ఈ ఇంటర్వ్యూలోనే 'చల్తే చల్తే'లో జూహీ చావ్లాను ఎందుకు తీసుకోలేదని కూడా అజీజ్ మీర్జాను అడిగారు. ఆయన నిర్మాతల్లో ఒకరు కాబట్టి, "ప్రేక్షకులు వేరే హీరోయిన్‌ను చూడాలనుకుంటున్నారని నాకు అనిపించింది.

# అల్లు అర్జున్ సినిమాలో హాలీవుడ్ స్టార్ హీరో, అట్లీ ఏం చేయబోతున్నాడు




అల్లు అర్జున్ సినిమాను అట్లీ ఏం చేస్తాడా అని ఫ్యాన్స్ లో కాస్త భయం ఉంది. రాజమౌళిని మించిపోవాలని, హాలీవుడ్ రేంజ్ కు వెళ్లిపోవాలని చూస్తున్నాడు అట్లీ. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నాడు. బన్నీ సినిమాకు సబంధించి అంతా గ్రాండ్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నాడు అట్లీ, హీరోయిన్లు, ఇతర నటీనటులు, యాక్షన్ సీక్వెన్స్ లు, అంతా అంతకు మించి ఉంటుందట. ఈక్రమంలో ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్స్ ను కూడా తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అల్లు అర్జున్ తో అట్లీ సినిమా అనౌన్స్ అయిన రోజు నుంచి హడావిడి మొదలయ్యింది. ఈసినిమాకు సబంధించి రకరకాల వార్తలు వైరల్ అవుతూ వస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈమూవీతో అట్లీ హాలీవుడ్ రేంజ్ కు వెళ్ళిపోవాలని ప్లాన్ తో ఉన్నాడు. అందుకే సాహసం చేసి 800 కోట్ల బడ్జెట్ తో భారీ స్థాయిలో ఈసినిమాను తెరెక్కిస్తున్నట్టు తెలుస్తోంది. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఈసినిమా రూపొందుతోంది. బన్నీ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన వీడియో చూస్తే ఈ విషయం అర్థం అవుతుంది. ఈ సినిమా ఎంత భారీగా ఉండబోతుందో స్పెషల్ వీడియోతో చెప్పకనే చెప్పారు. హాలీవుడ్ రేంజ్ లో ఈమూవీని నిర్మించడానికి ప్లాన్ చేస్తున్నట్టు ఈ వీడియో చూస్తే అర్థం అవుతుంది. అయితే ఈ విషయంలో ఫ్యాన్స్ సంతోషంగానే ఉన్నా.. ఓ పక్క అట్లీని ఇంతలా నమ్మి.. అనవసరంగా రిస్క్ చేస్తున్నాడా అని ఆందోళన కూడా ఉంది అభిమానుల్లో. అసలు ఇంతకీ ఇది తెలుగు సినిమానేనా అని సందేహం కూడా వస్తుంది ఆడియన్స్ కు. మరి అట్లీ ఈసినిమాను ఏంచేస్తాడో చూడాలి.

అల్లు అర్జున్ అట్లీ సినిమాలో హాలీవుడ్ నటుడు విల్ స్మిత్ఇక ఈసినిమాకు సబంధించి అంచనాలు ఎప్పటికప్పుడు పెరుగుతూనే ఉన్నాయి. రోజుకో వార్త ఈ మూవీ నుంచి వినిపిస్తుంది. హీరోయిన్ల బయటకు వస్తుంది.

# బంపర్ ఆఫర్ కొట్టేసిన ప్రేమలు బ్యూటీ.. 'ఎన్టీఆర్ నీల్' సినిమాలో ఛాన్స్



మలయాళీ ముద్దుగుమ్మ 'మమిత బైజు' గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం అక్కర్లేదు. గత కొంతకాలంగా మలయాళం సినిమాలు తెలుగు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంటున్నాయి. ఈ క్రమంలోనే నస్లేన్, మమితా కలిసి నటించిన "ప్రేమలు" చిత్రం యూత్ కి బాగా కనెక్ట్ అయ్యి మంచి హిట్ కొట్టింది. దీంతో చేసింది ఒక్క సినిమానే అయిన ఓవర్ నైట్ లో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది ఈ భామ. అయితే ఈ హీరోయిన్ గురించి ఇప్పుడు ఓ వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్ లో దూసుకుపోతున్నారు. గత ఏడాది ఎన్టీఆర్ 'దేవర' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి భారీ హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో సినిమా తెరకెక్కుతుంది. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమాను 2026 చివర్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. గత ఏడాదిలో సినిమా పూజా కార్యక్రమాలు జరగగా.. గత నెలలోనే సినిమా షూటింగ్ ప్రారంభించారు. రీసెంట్ గానే ఎన్టీఆర్ కూడా ఈ మూవీ షూటింగ్ లో పాల్గొన్నారు. దీంతో ఈ సినిమా కూడా కేజీఎఫ్, సలార్ సినిమాల కంటే కూడా భారీ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు.

ఇప్పుడు ఈ సినిమాలోనే మమిత ఛాన్స్ కొట్టేసిందని సోషల్ మీడియా కోడై కూస్తుంది. మూవీలో ఓ కీలక పాత్ర కోసం మమితను తీసుకున్నారని టాక్ నడుస్తోంది. దీంతో ప్రశాంత్ నీల్ - తారక్ ప్రాజెక్టులో మమిత నటించడం అంటే పెద్ద ఆఫర్ ఏ అని.. ఆమె ఫ్యాన్స్ తెగ మురిసిపోతున్నారు. అయితే దీని గురించి అధికారికంగా ఎలాంటి అనౌన్స్ మెంట్ రాకపోయినప్పటికీ.. త్వరలోనే రావొచ్చు అని భావిస్తున్నారు. ప్రస్తుతం మమిత దళపతి విజయ్ నటిస్తున్న జన నాయగన్ సినిమాలో నటిస్తోంది. అలానే పలు సినిమాల్లో సైతం నటిస్తూ బిజీగా ఉంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ సినిమా కోసమే దాదాపు ఐదు నెలల్లోనే ఎన్టీఆర్ సుమారుగా 18 కేజీల బరువు తగ్గారని అంటున్నారు. రోజుకు మూడు గంటల పాటు వర్కౌట్ చేసి, ఫ్యాట్ ఎంకరేజ్ చేయకుండా హై ప్రోటీన్స్ తో ఎన్టీఆర్ డైట్ ను పాటించారని చెబుతున్నారు. దీంతో ఎన్టీఆర్ బాగా బరువు తగ్గి పోయారని తెలిపారు.

# 13 ఏళ్లలో 3 ఫ్లాపులు మాత్రమే, ఈ స్టార్ కూతురు బాక్సాఫీస్ హిట్ మెషీన్.. తెలుగులో ఒకే ఒక్క మూవీతో సంచలనం

మేము మాట్లాడుతున్న స్టార్ కూతురు చాలా మంది సూపర్‌స్టార్‌లను మించిపోయింది. ఈ స్టార్ కూతురు చిత్రనిర్మాతల మొదటి ఎంపికలలో ఒకరు. హీరో లేకుండానే సినిమాను హిట్ చేయగల సత్తా ఉంది. ఈ నటి ప్రముఖ చిత్రనిర్మాత కుమార్తె, దిగ్గజ నటుడి కోడలు, నేటి తరం యొక్క అత్యంత ప్రజాదరణ పొందిన స్టార్ భార్య. మేము ఎవరి గురించి మాట్లాడుతున్నామో మీరు అర్థం చేసుకున్నారు. అవును, ఈ స్టార్ కూతురు మరెవరో కాదు ఆలియా భట్. ఆలియా మహేష్ భట్ కుమార్తె, దివంగత ఋషి కపూర్ కోడలు మరియు సూపర్‌స్టార్ రణబీర్ కపూర్ భార్య. ఆలియా 2012 నుండి సినిమాల్లో నటిస్తోంది. తన మొదటి సినిమా నుండే ప్రజలకు ఇష్టమైన నటి. 2012లో ఆలియా భట్ 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్'తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసింది, ఇది బాక్సాఫీస్ వద్ద 70 కోట్ల రూపాయలు వసూలు చేసి సెమీ హిట్‌గా నిలిచింది. 2014లో ఆమె 'హైవే', '2 స్టేట్స్' మరియు 'హంప్టీ శర్మ కి దుల్హనియా' చిత్రాలలో నటించింది. ఈ మూడు చిత్రాలు వరుసగా 30.61 కోట్లు, 102.13 కోట్లు మరియు 76.81 కోట్ల రూపాయలు వసూలు చేశాయి.

2015 ఆలియా భట్‌కు దురదృష్టకరమైన సంవత్సరం, ఆమెకు



తన కెరీర్‌లో మొదటి ఫ్లాప్ 'షాందార్' వచ్చింది, ఇది కేవలం 43.13 కోట్ల రూపాయలు వసూలు చేసింది. 2016లో ఆలియా 'కపూర్ అండ్ సన్స్', 'ఉడ్తా పంజాబ్' మరియు 'డియర్ జిందగీ' చిత్రాలలో నటించింది. ఈ మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద వరుసగా 73.29 కోట్లు, 60.33 కోట్లు మరియు 68.19 కోట్ల రూపాయలు వసూలు చేశాయి.


2017లో ఆలియా భట్ 'బద్రీనాథ్ కి దుల్హనియా'లో నటించింది, ఇది 116.68 కోట్ల రూపాయలు వసూలు చేసింది. 2018లో ఆమె 123.84 కోట్ల రూపాయలు వసూలు చేసిన 'రాజీ'లో నటించింది. 2019లో ఆలియా భట్ రెండు చిత్రాలలో నటించింది. 'గల్లీ బాయ్' 140.25 కోట్ల రూపాయలు వసూలు చేసి హిట్‌గా నిలిచింది, 'కలంక్' 80.35 కోట్ల రూపాయలు వసూలు చేసి డిజాస్టర్ మరియు ఆలియా కెరీర్‌లో రెండవ ఫ్లాప్‌గా నిలిచింది. 2022 ఆలియా భట్‌కు అత్యంత అదృష్టవంతమైన సంవత్సరం. ఆమె 'గంగూబాయి కాఠియావాడి' 129.10 కోట్ల రూపాయలు వసూలు చేసి హిట్‌గా నిలిచింది. 'బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది, దీని హిందీ వెర్షన్ మాత్రమే 274.31 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలియా భట్ తెలుగులో నటించిన ఒకే ఒక్క చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. ఇండియా బాక్సాఫీస్ దద్దరిల్లే విజయాన్ని ఈ చిత్రం సొంతం చేసుకుంది. 'బ్రహ్మాస్త్ర పార్ట్ 1: శివ' 257.44 కోట్ల రూపాయలు వసూలు చేసింది. ఆలియా భట్ 2023లో 'రాకీ ఔర్ రాణీ కి ప్రేమ్ కహానీ'లో నటించింది, ఇది హిట్‌గా నిలిచింది. ఈ చిత్రం 153.60 కోట్ల రూపాయలు వసూలు చేసింది. 2024లో ఆలియా 'జిగరా' డిజాస్టర్‌గా నిలిచింది. ఇది ఆలియాకు ఇప్పటివరకు మూడవ ఫ్లాప్, ఇది 30.69 కోట్ల రూపాయలు వసూలు చేసింది.

## ఆ సినిమా వదులుకున్నందుకు ఇప్పటికీ బాధపడుతున్న చిరంజీవి




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర సినిమా చేస్తున్నారు. త్రిష కథానాయిక. యూవీ క్రియేషన్స్ బ్యానరుపై దాదాపు రూ.250 కోట్ల భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మిస్తున్నారు. గ్రాఫిక్స్ నాణ్యంగా లేవనే ఉద్దేశంతో విడుదల ఆలస్యమవుతోంది. గ్రాఫిక్స్ పై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. దీని తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి దీన్ని విడుదల చేయాలని యోచిస్తున్నారు. ఇంకా షూటింగ్ ప్రారంభం కాలేదు. రెండురోజుల క్రితమే విజయవాడలో మంత్రి నారాయణ కూతురు రచించిన మైండ్ సెట్ షిఫ్ట్ పుస్తకావిష్కరణలో పాల్గొని చంద్రబాబును కొనియాడారు. ఈ సినిమా కథ ముందుగా చిరు దగ్గరకే వచ్చిందిసినీ పరిశ్రమలో ఒక హీరోను దృష్టిలో ఉంచుకొని రచయితలు, దర్శకులు కథలు రాసుకుంటారు. తీరా హీరో దగ్గరకు వెళ్లిన తర్వాత ఆయనకు నచ్చకపోవచ్చు. లేదంటే డేట్లు ఖాళీ లేకపోవడం, మరికొన్ని ఇతర కారణాలవల్ల సినిమా చేయడం కుదరదు. దీంతో వేరే హీరోకు కథ వినిపిస్తారు. ఆ హీరోకు నచ్చిన వెంటనే సినిమా పట్టాలెక్కుతుంది. ఈ కోవలోనే కోడి రామకృష్ణ దర్శకత్వంలో భార్గవ్ ఆర్ట్స్ పతాకంపై ఎస్.గోపాల్ రెడ్డి నిర్మించిన మంగమ్మగారి మనవడు సినిమా ఎంత సంచలన విజయాన్ని సాధించిందో మనందరికీ తెలిసిందే. బాలకృష్ణ ఈ సినిమాతో స్టార్ హీరోగా ఒక్కసారిగా దూసుకుపోయారు. అయితే దర్శకుడు, నిర్మాత ముందుగా ఈ కథను చిరంజీవికి వినిపించారు. చిరంజీవికి కథ నచ్చకపోవడంతో తిరస్కరించారు.

# పెళ్లి పత్రిక పై మహేష్ బాబు ఫోటో హద్దులు దాటిన అభిమానం



ఈమధ్య అభిమానులు చేసే పనులు అంతుపట్టకుండా ఉన్నాయి. తమ ఫేవరేట్ స్టార్ కోసం ఏదో ఒకటి వెరైటీగా చేయాలన్న ఆరాటంలో వింత వింతగా చేస్తున్నారు ఫ్యాన్స్. అయితే కొంత మంది మాత్రమే ఇలా ఆలోచిస్తున్నారు. డైహార్ట్ ఫ్యాన్స్ అయితే పచ్చబొట్టు పొడిపించుకోవడం, ఫ్యాషన్ ఫాలో అవ్వడం, పాదయాత్రలు చేయడం, విగ్రహాలు పెట్టి గుడి కట్టి పూజించడంలాంటివి చేస్తుంటారు. ఇప్పటికే రజినీకాంత్, సోనూసూద్, ఖుష్బు, నమిత, ఇలా స్టార్స్ చాలామందికి గుడి కట్టి పూజించడం చూశాం. అంతే కాదు రామ్ చరణ్ అభిమాని అయితే తన పంట పొలంలో చరణ్ ముఖం ఆకారంలో వరి పంట పండించి ఆ ధాన్యాన్ని చరణ్ కు ఇచ్చాడు. ఆఫోటోకు ఫ్రేమ్ చేయించడంతో పాటు ఆ పండించిన వడ్లతో కూడా రామ్ చరణ్ ఫోటో వచ్చేలా డిజైన్ చేయించి పెట్టాడు. ఇలా తమ అభిమానాన్ని రకరకాల రూపాల్లో చూపించుకుంటుంటారు ఫ్యాన్స్. ఇక తాజాగా ఓ అభిమాని అయితే ఏకంగా తన పెళ్లి పత్రికపై మహేష్ బాబు ఫోటో వేయించి షాక్ ఇచ్చాడు. కర్నూలు లో ఒక మహేష్ బాబు అభిమాని తన పెళ్లి శుభలేఖ పై మహేష్ బాబు ఫోటోని ముద్రించాడు. దానికి సంబంధించిన ఫోటో ని సోషల్ మీడియా లో అప్లోడ్ చేయగా అది ప్రస్తుతం వైరల్ అయ్యింది. జీవితంలో అతి ముఖ్యమైన సందర్భాలలో ఒకటైన పెళ్లి వేడుకలో అభిమాన హీరో ఫోటో వేసుకోవడం గతంలో కూడా కొంత మంది చేశారు. ఇక ఈ జాబితాలో మహేష్ కూడా చేశారు. అయితే ఈ విషయంలో రకరకాల కామెంట్లు వస్తున్నాయి. ఇదేం పైత్యం అతని కొందరు అంటుంటే.. అభిమానం అంటే ఇలా ఉండాలి అని కొంత మంది కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఒక పెళ్లి పత్రిక మాత్రం ఫిబ్రవరిలో జరిగిన పెళ్లికి సబంధించింది. ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడు.

## అమ్మ బాబోయ్.. పవన్ కళ్యాణ్ ఆ మూవీ రెమ్యూనరేషన్ 170 కోట్లా




ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ వైపు రాజకీయాలు, మరోవైపు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్ సింగ్', 'హరిహర వీరమల్లు' ఉన్నాయి. ఎలక్షన్స్ లోపు ఆ సినిమాలు కంప్లీట్ కాకపోవడం.. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం చకచకా జరిగిపోయాయి. అయితే ఇప్పుడు రాజకీయాల్లో తలమునకలై ఉండటంతో .. ఆ మూవీస్ రిలీజ్ లేట్ అవుతూ వస్తుంది. అయితే రీసెంట్ గానే 'హరిహర వీరమల్లు' సినిమాలకు సంబంధించి షూటింగ్ లో పాల్గొన్నారు. అయితే మధ్యలో పవన్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ కి సింగపూర్ లో అగ్నిప్రమాదం జరగడంతో హుటాహుటిన అక్కడికి బయలుదేరి వెళ్ళడం.. రెండు రోజులు అక్కడే ఉండడం.. ఇండియాకి తిరిగి రావడం జరిగింది. దీంతో ఆ చిత్రాల షూటింగ్ కి బ్రేక్ పడింది. అయితే మళ్లీ త్వరలోనే షూటింగ్ లో పాల్గొంటారని సమాచారం. ఇక ఈ రెండు సినిమాల సంగతి పక్కన పడితే గబ్బర్ సింగ్‌తో ఇండస్ట్రీ హిట్ కొట్టిన పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో మళ్లీ ఒక సినిమా అనౌన్స్ చేశారు. పవన్ కళ్యాణ్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు.